కోటిరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి

కోటిరెడ్డి కుటుంబానికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

నల్లగొండ, నవంబర్ 29: నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లపురెడ్డి కోటీరెడ్డి కోడలు స్వాతి ఇటీవల దక్షణాఫ్రికాలో అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని అలకాపురి కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి వెళ్లిన జగదీశ్‌రెడ్డి కోటిరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

వసతి గృహాల్లో వంటగదులను పరిశుభ్రంగా ఉంచాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిడమనూరు : కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిడమనూరు, నవంబర్ 29 : వసతి గృహాల్లోని కిచెన్ పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజ నం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మండలంలోని మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. కిచెన్‌ను, వండిన ఆహారాన్ని, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వేంపాడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మారాణి, మైనార్టీ గురుకులం ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ స్థలం పరిశీలన

మాడ్గులపల్లి : ప్రభుత్వ కార్యాలయాల కోసం మండల కేంద్రంలోని సర్వే నం.257లోగల ప్రభుత్వ భూమిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణ, మధ్యాహ్న భోజనాన్ని, వంట గదిని పరిశీలించారు. ఆమె వెంట తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ స్వామి, ఎంఈఓ వెంకటమ్మ, ఎస్ఓ వసంత, ఆర్ఐ రేణుక, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి :చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి/చిట్యాల, నవంబర్ 29 : సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని 118 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.34.20 లక్షల విలువైన చెక్కులను, చిట్యాలకు చెందిన 85 మందికి రూ. 25.2 లక్షల చెక్కులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నెల 7న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుచరిత, ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, చిట్యాలలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, తాసీల్దార్ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుంటే చర్యలు

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

గురుకులంలో భోజనం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మునుగోడు, నవబంర్ 29 : ప్రభుత్వం మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. అన్నం మాడిపోవడంతో వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లలాంటి పప్పుచారు, పుల్లటి పెరుగు విద్యార్థులకు అందిస్తుండడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు మండల కేంద్రంలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీదేవి, తాసీల్దార్ నరేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఉన్నారు.

పశువులకు వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మస్తాక్ అహ్మద్ ఖాద్రీ

పాడి రైతులకు మందులు అందిస్తున్న అధికారులు

కట్టంగూర్, నవంబర్ 29 : పశువులకు వచ్చే వ్యాధులను గుర్తించిన వెంటనే పశువైద్యాశాలకు తరలించి చికిత్స అందించాలని జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి సయ్యద్ మస్తాక్ అహ్మద్ ఖాద్రీ పాడి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగదేవిగూడెంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ రాజశేఖర్, మండల పశువైద్యాధికారి బీక్యానాయక్, వీఏ స్వాతి, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్, సూపర్‌వైజర్ సాయి, గోపాలమిత్రులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి :డీఎస్ఓ

కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని తనిఖీ చేస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

హాలియా, నవంబర్ 29 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హాలియా వ్యవసాయ మార్కెట్ యార్డులో కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఐకేపీ కేంద్రాల్లో సన్న ధాన్యం అమ్మిన రైతులందరికీ ప్రభుత్వ మద్దతు ధర రూ.2,320తో పాటు రూ.500 బోనస్ కూడా ఇస్తుందన్నారు. తుఫాను కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు ధాన్యం తడువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రైస్‌మిల్లర్లు చిట్టిపోలు యాదగిరి, పేలపూడి బాలకృష్ణ ఉన్నారు.

'మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి'

నల్లగొండ, నవంబర్ 29: డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి జిల్లా చైర్మన్ గోలి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ చేపట్టే కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాలలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం చైర్మన్లు రేఖల సైదులు, బోగరి విజయ్, తెల్గమల్ల యాదగిరి, గువ్వ యాదగిరి, మేకల కృష్ణయ్య, కొరే రవి పాల్గొన్నారు.

ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నల్లగొండలో దీక్షా దివస్‌కు పెద్ద ఎత్తున తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నార్కట్‌పల్లి : మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నాయకులు

హాలియా : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ సారథ్యంలో నల్లగొండకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

దీక్షాదివస్ కార్యక్రమంలో దటీజ్ కేసీఆర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి, నవంబర్ 29 : ఉద్యమనేతగా కేసీఆర్ తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని నల్లగొండ క్రాస్‌రోడ్డు వద్ద కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే కేంద్రం తెలంగాణను ప్రకటించిందని, స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ఎంత గొప్పదో తెలంగాణ పోరాటంలో కేసీఆర్ చేపట్టిన దీక్ష కూడా అంతే గొప్పదన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నల్లగొండకు తరలివెళ్లారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ యానాల అశోక్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్ : నల్లగొండలో శుక్రవారం చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు ఆధ్వర్యంలో కట్టంగూర్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు వడ్డె సైదిరెడ్డి, బెల్లి సుధాకర్, పసర సైదులు, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, పులిగిల్ల వెంకన్న, పొత రాజు నగేశ్, దేవరకొండ నరేశ్, వల్లపు రమేశ్, ఆంజనేయులు, వెంకన్న పాల్గొన్నారు.

మర్రిగూడ : నల్లగొండలో నిర్వహించిన దీక్ష దివస్‌కు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్, మాజీ ఎంపీపీలు అనంత రాజు గౌడ్, మెండు మోహన్‌రెడ్డి, నాయకులు బచ్చు రామకృష్ణ, చెర్కు లింగం గౌడ్, ఊరిపక్క నగేశ్, అయిలీ లక్ష్మీనర్సింహ, వల్లంల సంతోశ్ యాదవ్, రాపోలు యాదగిరి, మేకల గోవర్ధన్‌రెడ్డి, కొల్కులపల్లి యాదయ్య, బూరుగు నాగరాజు, మాద సత్తయ్య, లపంగి భిక్షం పాల్గొన్నారు.

చందంపేట : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో చందంపేట, నేరేడుగొమ్ము మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం అధిక సంఖ్యలో నల్లగొండకు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో గిరిజన సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జర్పుల లోక్యా నాయక్, నాయకులు కేతావత్ శంకర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, బాలవర్ధిరాజు, బుజ్జినాయక్, గోసుల శివ, శ్రీశైలం, సైదులు, తరి గోవర్ధన్, గోపాల్, రాములుగౌడ్, యాదయ్య ఉన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి, పీఏపల్లి మండలానుంచి నల్లగొండ క్లాక్ టవర్ వరకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో మాద సుధాకర్, మహేందర్, కృష్ణారెడ్డి, రవి, శ్రీనివాస్, దామోదార్ ఉన్నారు.

బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో దీక్షా దివస్

రామగిరి, నవంబర్ 29: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వద్ద శుక్రవారం బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉద్యమనేత కేసీఆర్ నవంబర్ 29న చేసిన ఆమరణ దీక్ష ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ ప్రకటించిందన్నారు. ఇది తెలంగాణ చరిత్రలోనే మరపురాని ఘట్టమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు, ఎంజీయూ విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం : మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా, నవంబర్ 29 : ఉద్యమనేతగా కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండలో చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి నోముల భగత్ నాయకత్వంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా హాలియాలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటయ్యాక కూడా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. గత పదేండ్ల పాటు సంక్షేమం, అభివృద్ధి అంశాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్‌దే అన్నారు.

చందంపేట : దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నల్లగొండకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పీఏపల్లి : దీక్షా దివస్‌లో పాల్గొనేందుకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు



నాంపల్లి : నల్లగొండలో నిర్వహించిన దీక్షా దివస్‌లో పాల్గొన్న మండల బీఆర్ఎస్ నాయకులు

కట్టగూర్ : నల్లగొండకు ర్యాలీగా వెళ్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

డిసెంబర్ 12 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు

రామగిరి, నవంబర్ 29: ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ల గడువును డిసెంబర్ 11వరకు పొడిగించినట్లు డీఈఓ భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని స్టడీసెంటర్ల కోఆర్డినేటర్లు ఈ విషయమై ప్రచారం చేపట్టి అర్హులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. వివరాలకు ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సత్తమ్మ, సెల్ 8008403523 లేదా డీఈఓ ఆఫీస్‌లోని ఓపెన్ స్కూల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నేడు ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ : డీవైఎఫ్ఐ

మునుగోడు, నవంబర్ 29 :రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కట్ట లింగస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నకిరేకల్, నవంబర్ 29 : పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరాలయ మాజీ చైర్‌పర్సన్ కందాల శోభారాణీశ్రీనివాస్‌రెడ్డి, శివాలయం డైరెక్టర్లు చంద్రశేఖర్, కందాల ప్రవీణ, జిగురు లక్ష్మి, నర్సింహ మూర్తి, వీర్లపాటి జయమ్మ, కొత్తూరు వెంకన్న పాల్గొన్నారు.

క్రీడల్లో అవంతీపురం బధిర పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ, నవంబర్ 29: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ నంద శుక్రవారం తెలిపారు. షాట్ పుట్‌లో బి.వరలక్ష్మి ప్రథమ స్థానం సాధించగా రన్నింగ్‌లో ద్వితీయ స్థానం సాధించింది. క్యారమ్స్‌లో కె.సాత్విక్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను దివ్యాంగుల సంచాలకులు బి.శైలజ అభినందించి బహుమతులు అందచేసినట్లు తెలిపారు.

వచ్చే నెలలో రాష్ట్రస్థాయి బేస్ బాల్ జట్ల ఎంపిక

మిర్యాలగూడ, నవంబర్ 29: డిసెంబర్ 1న మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ సీనియర్ మహిళా, పురుషుల జిల్లా జట్ల ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంపిక శిబిరానికి ఉదయం 10గంటలలోపు హాజరు కావాలన్నారు.

రాజకీయాలకు అతీతంగా నల్లగొండ అభివృద్ధి

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, నవంబర్ 29 : నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.200 కోట్లతో పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్నామని, వీలిన గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 11 వార్డుల్లో పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. నల్లగొండ ప్రజలకు నిరంతరం తాగునీరు అందించాలనే సంకల్పంతో 70 ఎంఎల్‌డీల నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేసేందుకు రూ.96 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రూ.109 కోట్లతో మౌలిక సౌకర్యాల కల్పనకు టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలీన గ్రామాలకు అభివృద్ధి నిధుల కేటాయింపులపై బీజేపీ, అధికార పార్టీ సభ్యుల మధ్య కొంత వాగ్వాదం చోటు చేసుకుంది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, పిల్లి రామరాజు, ఆలకుంట్ల రాజేశ్వరీమోహన్ బాబు, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, మారగోని భవానీగణేశ్, ఫర్జానా ఫర్హత్ ఇబ్రహీం పాల్గొన్నారు.

పోలీస్ అమరుడి వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలి

- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రవి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

గుర్రంపోడు, నవంబర్ 29: తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు దివంగత పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి డిసెంబర్ ఒకటో తేదీన ప్రభుత్వ పరంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో వర్ధంతికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, జిల్లా కేంద్రాల్లో కృష్ణయ్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని, వర్ధంతి, జయంతిని ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెలుగు యాదయ్య, వెంకటాద్రి, జలంధర్, నకినమోని సతీశ్, మహేశ్, నరసింహ, రాంబాబు, చాడ కొండలు, హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 29: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయన్నారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ కుట్ర పన్నుతుందన్నారు. డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహించే మహాప్రదర్శన, భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు ఎస్‌పీఆర్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

మిర్యాలగూడ, నవంబర్ 29: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన చెకుముకి జిల్లాస్థాయి పోటీల్లో మిర్యాలగూడకు చెందిన ఎస్‌పీఆర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కొనుగంటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన జె.కృతిక, కె.శివమాన్విత్‌రెడ్డి, జి.స్నేహ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందినట్లు పేర్కొన్నారు. వారిని శుక్రవారం ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల ఇన్‌చార్జి జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు జి.ఉమాకర్‌రెడ్డి, ఎన్.అయ్యన్న, ఉపాధ్యాయులు అభినందించారు.

డిసెంబర్ 6 వరకు పింఛన్ల పంపిణీ

చందంపేట, నవంబర్ 29 : ఆసరా పింఛన్ల పంపిణీ ఈ నెల 29 నుంచి డిసెంబర్ 6 వరకు అందించనున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి తెలిపారు. వితంతు, వృద్ధాప్య, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత పింఛన్‌దారులు తమ పరిధిలోని పోస్టాఫిస్ వద్ద పింఛన్ డబ్బులు తీసుకోవాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ ఉద్యోగుల నిరసన

నిరసన తెలుపుతున్న కేజీబీవీ ఉద్యోగులు

చండూరు, నవంబర్ 29: కేజీబీవీ, సర్వశిక్ష, యూఆర్ఎస్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, యూటీఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామలింగయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు నాంపల్లి సైదులు, ఉపాధ్యక్షురాలు మమత, మండల కార్యదర్శులు గిరి, సతీశ్, జనిత, స్పెషల్ ఆఫీసర్ మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీని సద్వినియ